


# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

మంగళవారం 11 నవంబర్ 2025 - పేజీలు 9


# ప్రతి పనికీ ఓ రేటు ఫిక్స్..!

రిజిస్ట్రేషన్, ఈసీ, నకళ్లు, మార్కెట్ వాల్యూ ధ్రువీకరణ ఇలా విభజన


రిజిస్టర్ ఆఫీస్ వర్క్ అంటే చేయి తడపాల్సిందే

కానులిస్తేనే డాక్యుమెంట్ లు ప్రాణం పోసుకుంటాయి

జీపీ, క్రయ విక్రయదారులు బెంబేలు.

ఎనీ వేరు ఉన్న ప్రయోజనం సున్నా..

గుంటూరు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాల సిబ్బంది తీరిది



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుఅవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారాయి. రిజిస్ట్రేషన్ కార్యాలయం సిబ్బంది లంచాలను అధికారికంగా వసూలు చేస్తున్నారు. లంచం అడగటం.. లంచం ఇవ్వడం.. నేరమైనప్పటికీ ఫీజు టు ఫీజు పేరుతో రిజిస్ట్రేషన్ కార్యాలయ అధికారులు ప్రతి పనికి ఓ రేటు నిర్ణయించి వసూళ్లకు పాల్పడుతున్నారు. కాసులకు కక్కుర్తికి అలవాటు పడిపోయిన అధికారులు ఒక్కొక్క ఫ్లాట్ ను రెండేసి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. వివాదాస్పదమైన స్థలాలను, ఇళ్లను, ప్రభుత్వ స్థలాలను, విలువైన స్థలాలను హద్దులు మార్చి ఈసీలకు దొరక్కుండా పాత ఓనర్లకు, కొత్త ఓనర్లకు ఉన్న పేర్లలోని ఇంగ్లీషు అక్షరాలను మార్చి ఇష్టానుసారంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటూ పోతూ ఉన్నారు. ఇలాంటి డబల్ రిజిస్ట్రేషన్ అయిపోయాక

5 లో

“ అధికారులకు ఫిర్యాదు చేసేందుకు సమాచారం తెలిపే బోర్డులెక్కడ..?

గుంటూరు జిల్లాలోని కొన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో ప్రజలకు సమాచార నిమిత్తం ఒక బోర్డు ని ఏర్పాటు చేసి అందులోసబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారుల పేర్లు, ఫోన్ నంబర్లు గానీ, ఏసీబీ అధికారుల ఫోన్ నంబర్లతో కూడిన బోర్డులు గానీ కనిపించడం లేదు. కనీసం కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న వారి పేర్లు, ఫోన్ నంబర్లతో కూడిన బోర్డు కూడా ఉండట్లేదు. ఈ కార్యాలయాలలో సమాచారం హక్కు చట్టం ప్రకారం సమాచారం కోరినా లంచం ఇచ్చుకోవాల్సిందేననే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంకో వైపు సరైన సమాచారం ఇవ్వకుండా సమాచారం అడిగిన వారిని బెదిరింపులకు పాల్పడుతున్నట్లుగా తెలుస్తోంది. ”



## వర్షపు నీటిని ఒడిసి పడదాం..

# జీవనాధారం పెంచుదాం

నీటి భద్రత – జాతీయ భద్రతగా ప్రధాని పరిగణించాలి

వెంగళాయపాలెంలో వాటర్ షెడ్ ఉద్యాన వనంగా తీర్చిదిద్దాం

వాటర్ షెడ్ మహోత్సవ్ పై జాతీయ సదస్సులో కేంద్ర మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** వర్షపు నీటిని ఒడిసి పడదాం.. జీవనాధారం పెంచుదాం అని కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్ పిలుపునిచ్చారు. వాటర్ షెడ్ మహోత్సవ్ పై రెండు రోజుల జాతీయ సదస్సు గుంటూరు వెల్కమ్ గ్రాండ్ హెూటల్లో సోమవారం ప్రారంభం అయింది. ఈ కార్యక్రమానికి కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ

మిగతా 5 లో..



# టీడీపీతోనే బీసీల అభ్యున్నతి

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**మంగళగిరి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు గుర్తింపు లభించిందని, రాజకీయ, ఆర్థిక, సామాజికంగా బీసీల అభ్యున్నతి సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను నూతన ఎన్నికైన అమరావతి కురుమ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా శాఖ ప్రతినిధులు సోమవారం మర్యాపూర్వకంగా కలిశారు. పలు సమస్యల పరిష్కారానికి మంత్రికి వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి మంత్రి సవిత సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, వచ్చే ఆదరణ 3.0లో కురమలకు ప్రాధాన్యమిస్తున్నట్లు వెల్లడించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి పథకాల అమలుకు శ్రీకారం చుడుతున్నామని, వాటిలోనూ కురమలకు ప్రాముఖ్యతనిస్తున్నట్లు తెలిపారు. బీసీల అభ్యున్నతే లక్ష్యంగా అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు సైతం బీసీల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. బీసీలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక గుర్తింపు లభించింది టీడీపీ ప్రభుత్వాల హయాంలోనేనన్నారు. బీసీలను జగన్ అణచివేస్తే, సీఎం చంద్రబాబు భుజాన పెట్టుకున్నారని తెలిపారు. నూతనంగా ఎన్నికైన అమరావతి కురుమ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా శాఖ ప్రతినిధులను మంత్రి సవిత అభినందించారు. ఈ కార్యక్రమంలో నూతన కురమ గుంటూరు జిల్లా శాఖ అధ్యక్షుడు మద్రి వెంకట సత్యనారాయణను, ఉపాధ్యక్షుడు బక్కా ఉమమాహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బి.రామకృష్ణ, ట్రెజరర్ కేవీ సత్యనారాయణ, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల సంతృప్తి స్థాయి మెరుగుపడాలి

## రిపీటెడ్ ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవు..

## జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

5 లో..

గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రజలు నుంచి వివిధ శాఖలకు అందించిన ఫిర్యాదు అర్జీలను దరఖాస్తుదారుల సంతృప్తి స్థాయిని మెరుగుపరిచేలా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి , డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మి కుమారి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి 261 అర్జీలు ప్రజలు అందించగా, వీటిని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు అందించిన అర్జీలను క్షేత్రస్థాయిలో సక్రమంగా

# ప్రజలకు మేలైన సేవలు అందించాలి

## పూదోట ఫౌండేషన్‌ను ప్రారంభించిన కన్నా

5 లో..



# పెదకాకాని ఎంపీపీపై నెగ్గిన అవిశ్వాసం

## 2/3 మెజార్టీతో అవిశ్వాసాన్ని ఆమోదించిన ఎంపీటీసీ సభ్యులు



**పెదకాకాని మేజర్ న్యూస్:** పెదకాకాని మండల పరిషత్ అధ్యక్షుడు తుల్లిమిల్లి శ్రీనివాసరావు పై స్థానిక ఎంపీటీసీలు సోమవారం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సునాయాసంగా నెగ్గింది ఇటీవల పెదకాకాని ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం నోటీసును ఎంపీటీసీ సభ్యులు గత నెల 16వ తేదీన గుంటూరు ఆర్డీవో కు అందజేయగా అనంతరం ఎంపీటీసీలకు తిరిగి అదే నెల 22వ తేదీన ప్రత్యేక సమావేశం ఈనెల 10వ తేదీన సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆ సమావేశానికి ఎంపీటీసీ లందరూ హాజరుకావాలని నోటీసులు జారీ చేసిన ఆర్డీవో శ్రీనివాసరావు నిబంధనల ప్రకారం సోమవారం అవిశ్వాస తీర్మానంపై పెదకాకాని మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి పెదకాకాని మండలంలోని 21 మంది ఎంపీటీసీలకు గాను 14 మంది ఎంపీటీసీలు సమావేశానికి హాజరయ్యారు దీంతో నిబంధనల ప్రకారం కోరం ఏర్పడడంతో సమావేశాన్ని ఆర్డిఓ శ్రీనివాసరావు అధ్యక్షత వహించి కొనసాగించారు సమావేశానికి హాజరైన ఎంపీటీసీలు 14 మంది అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు దీంతో ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లు ఆర్డీవో ప్రకటించారు నెగ్గిన అవిశ్వాస తీర్మానాన్ని ప్రభుత్వానికి నివేదించి ప్రభుత్వ ఆదేశానుసారం త్వరలో నూతన ఎంపీపీ ఎన్నిక ఉంటుందని ఆర్డీవో శ్రీనివాసరావు తెలిపారు పెదకాకాని మండలంలో గల 12 గ్రామపంచాయతీలో 21 మంది ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు. వీరిలో పెదకాకాని నంబూరు గ్రామాల్లో ఎంపీటీసీ సభ్యులు అత్యధికంగా ఉన్నారు. 2021 లో జరిగిన మండల పరిషత్ ఎన్నికల్లో టిడిపి ఎంపీటీసీ అభ్యర్థులు 6 స్థానాల్లో గెలుపొందారు మిగిలిన15 స్థానాలను వైసిపి కైవసం చేసుకుంది అనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వైసిపి పార్టీ తరపున గెలిచిన 15 మంది ఎంపీటీసీలలో ఆరుగురు తెలుగుదేశం పార్టీలో చేరారు మరో ఇద్దరు అవిశ్వాస తీర్మానానికి మద్దతు పలికారు దీంతో వైకాపా ఎంపీపీ తొలి మిల్లి శ్రీనివాసరావు అధ్యక్ష పదవిని కోల్పోయారు మరోపక్క ప్రధాన ప్రతిపక్షమైన వైకాపా ఎంపీపీ పీఠాన్ని కాపాడుకోవడానికి కనీస ప్రయత్నాలు కూడా చేయకపోవడం గుర్తించగదగ్గ విషయం అవిశ్వాసంపై నోటీసీ ఇచ్చిన సభ్యులను అవిశ్వాస తీర్మానానికి వెళ్లకుండా వైకాపా శ్రేణులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు అవిశ్వాస తీర్మానం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెదకాకాని పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.



## కలెక్టరేట్లో అన్నా క్యాంటీన్ ప్రారంభం

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం కోసం వచ్చే అర్జీదారులబుకోసం అన్న క్యాంటీన్ ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు , కలెక్టరేట్ ప్రాంగణంలో అన్న క్యాంటీన్ ను ప్రారంభించిన ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ,నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద బాబు అధికారులు సిబ్బంది అర్జీదారుడు పాల్గొన్నారు.



### ఈనెల 29న తెనాలి

## ఎన్జీవో యూనిట్ ఎన్నికలు

**తెనాలి, మేజర్ న్యూస్ :** ఏపీ ఎన్జీవో అసోసియేషన్ తెనాలి యూనిట్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎన్నికల అధికారి సుకుమార్ తెలిపారు. ఈ నెల 29 న 16 కార్యవర్గ పదవులకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 22 న నామినేషన్స్ ప్రక్రియ జరగనుంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ కాపీలను ఎన్జీవో కార్యాలయం నోటీసు బోర్డులో ఉంచినట్లు తెలిపారు. తెనాలి తాలూకా పరిధిలోని ఉద్యోగులు నోటీసు బోర్డు పరిశీలించి వివరాలు తెలుసుకోవచ్చునని చెప్పారు. ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగే అవకాశం ఉన్నట్లు ఉద్యోగులు చెబుతున్నారు.

## టీడీపీ నేత తోటకు సామినేని సంఘీభావం

మంగళగిరి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తోట సాంబశివరావు మాతృమూర్తి తోట మాణిక్యమ్మ ఇటీవల అనారోగ్యంతో కన్ను మూశారు. ఈ నేపథ్యంలో సాంబశివరావును ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పరామర్శించారు. సోమవారం ఉండవల్లి సెంటర్లోని తోట సాంబశివరావు నివాసంలో మాణిక్యమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అందరికీ అండగా ఉండి సహాయం చేసే వ్యక్తి తోట సాంబశివరావు అని అన్నారు. అధైర్య పడవద్దని, కూటమి మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మాణిక్యమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చందు భవన్నారాయణ, జొన్న రాజేష్, అంబటి తిరుపతిరావు, వీరిశెట్టి వెంకటేశ్వరరావు, పెన్నేరు దామోదర్, దినేష్ చక్రవర్తి,నానాజీ,తెలుగుదేశం నాయకులు కుసుమ,సందు శ్రీనివాసరావు, అన్నం రామాంజనేయులు, సీనియర్ కాపు నాయకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు పోస్టులు పెట్టిన చట్ట ప్రకారం చర్యలు

### ఈస్ట్ డిఎస్పీ అబ్దుల్ అజీజ్



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలు మేరకు శాంతి భద్రతల పరిరక్షణలో బాగంగా సామాజిక మాధ్యమాలలో ప్రముఖ వ్యక్తులపై అసభ్యకర పోస్టులు, అనుచిత వ్యాఖ్యలు, మార్ఫింగ్ వీడియోలు వంటివి తయారు చేసి ప్రసారం చేసే వారినీ కట్టడి చేసే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని ఈస్ట్ డిఎస్పి షేక్ అజీజ్ అన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం, సిరిసిల్ల జిల్లా, తంగళ్ళపల్లి మండలం, జిల్లెల్ల గ్రామానికి చెందిన తుపాకుల సతీష్ కుమార్ ట్వింటర్లు అకౌంట్ నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సుద్దపల్లి డొంక ప్రాంతానికి చెందిన గాలి సతీష్ బాబు అనే వ్యక్తి ప్రతి రోజు మాదిరిగానే తన ట్విట్టర్ ఎకౌంటు చూస్తూ ఉండగా ఒక అకౌంట్ ద్వార ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి,రాష్ట్ర విద్య శాఖ మంత్రుల మీద అసభ్యకరంగా పోస్టులు పెడుతూ, వారి యొక్క ఫోటోలు మార్ఫింగ్ చేసి, అసభ్యకరంగా మార్చి పోస్టు చేసినట్లు తెలిపారు.గమనించి ప్రముఖ వ్యక్తుల మీద అసభ్యకరంగా పోస్టులు పెడుతూ వారి ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్న ఆ ఖాతా నిర్వాహకుడిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పాత గుంటూరు పోలీస్ వారికి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాత గుంటూరు సీఐ వెంకట ప్రసాద్ కేసు నమోదు చేసి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఎస్ ఐ లు ఎన్ఎస్ ప్రసాద్, రెహమాన్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# బుగ్గ మల్లేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు





**మాచవరం, మేజర్ న్యూస్:** బుగ్గ మల్లేశ్వర స్వామి దీవెనలు ప్రజలపై మెండుగా ఉండాలని గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. కార్తీక మాస మూడవ సోమవారం సందర్భంగా మోర్జంపాడు గ్రామ సమీపములో ఉన్న శ్రీ భ్రమరాంబా సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారికి అభిషేకాలు నిర్వహించడం జరిగినది. గురుజాల నియోజకవర్గ శాసనసభ సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించినారు. వారి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు ఆలయ పూజారులు దేవాలయం ధర్మకర్తలు స్వాగతం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు దేవాలయంలో అభిషేకాలు, పూజా కార్యక్రమాల్లో తోపాటు వచ్చిన భక్తులతో మాట్లాడి సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు వితరణ జరిగినది దేవాలయ వంశపారంపర్య ధర్మకర్తలు తెలియజేసినారు. భక్తులందరికీ శ్రీ భ్రమరాంబా సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి అనుగ్రహ ప్రసాద సిద్ధిరస్తు. అమ్మవారు మరియు అయ్యవారి అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు, రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్, మండల క్లస్టర్ ఇంచార్జి యామని రామారావు, సర్పంచులు ఎల్ శివపార్వతి సాంబశివరావు, పి నరసింహారావు, మాజీ సర్పంచ్ జమ్మి గుంపుల వెంకటేశ్వర్లు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎండూరి సాంబయ్య, గడిపూడి సైదయ్య, గడిపూడి శ్రీకాంత్, పిల్లట్ల మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ రాజు, బడుగుల శ్రీను, యా రాసి నరేంద్ర, మార్కెట్ యార్డ్ మాజి డైరెక్టర్ ఏసుపొంగు ఆనందరావు, కొలగాని శివ, యామని మోహన్ రావు, యరగాని నరసింహారావు, చింతల శ్రీనివాసరావు, దేవాలయం ధర్మకర్తలు, కమిటీ మెంబర్ లు ,టిడిపి నాయకులు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలోత్సవ బ్రోచర్ ఆవిష్కరణ



**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఈనెల 29, 30 తేదీలలో మంగళగిరి పట్టణంలోని అరవింద మోడల్ స్కూల్లో జరిగే మూడవ పిల్లల పండుగ బాలోత్సవ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం మంగళగిరి పట్టణంలోని రాయల్ బంక్వెట్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం మూడో పిల్లల పండుగ ప్రతినిధులు మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు బాల ఉత్సవం కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. మూడవ బాలోత్సవం మూడు విభాగాలుగా, 13 అకాడమిక్, 9 సాంస్కృతిక ఈవెంట్లలో 37 రకాల పోటీలు జరుగుతున్నాయని తెలిపారు. మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, దుగ్గిరాల తుళ్లూరు మండలాల పరిధిలో ఉన్న పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులంతా ఈ ఉత్సవాలలో పెద్ద సంఖ్యలో పాల్గొనే విధంగా కృషి చేయాలని కోరారు. ఉరుకులు పరుగులు జీవితంలో మానవ సంబంధాలు బలహీన పడ్డాయని అలాంటి పరిస్థితులు బాలోత్సవ పిల్లల పండగ ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. పిల్లల అభిరుచులను, ఆసక్తులను, సృజనాత్మకతను ప్రోత్సహించే విధంగా పరిస్థితులు ఉండాలనే భావనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. సామాజిక చైతన్యం పిల్లల్లో పెరగాలని, కులమత తారతమ్యాలు సమస్య పోవాలని, అంతా ఒకటే భావన పెరగాలని కోరారు. గతంలో ఈ ప్రాంతంలో జరిగిన బాల ఉత్సవ కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని అన్నారు. ఈనెల 29, 30 తేదీలలో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం రాష్ట్ర బాధ్యులు పి మురళీకృష్ణ, మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం గౌరవాధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరావు, అధ్యక్షులు వివి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆర్ శాంతి రెడ్డి, కోశాధికారి గాదె సుబ్బారెడ్డి, అమరావతి బాలోత్సవం బాధ్యులు ఐజాక్ న్యూటన్, ఉపాధ్యక్షులు జి ఎస్ ఆర్ మోహన్ రావు, ఎం విజయ మోహన్ రావు, కార్యదర్శులు పి రాజశేఖర్, చాగంటి అరవింద్, ఎస్ బాలకృష్ణ, గౌరవ సలహాదారులు వి వెంకటేశ్వరరావు, వల్లభనేని వాణి, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా విన్నకోట శ్రీనివాసరావు నియామకం



**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా మంగళగిరి నగరానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు విన్నకోట శ్రీనివాసరావు ను నియమించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం విడుదలైన నామినేటెడ్ పదవుల జాబితాలో విన్నకోట శ్రీనివాసరావు పేరును ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా విన్నకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పదవిని కేటాయించిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి, నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కాపు సామాజిక వర్గం అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# రేపు చేనేత కార్మికుల భారీ ప్రదర్శన

మంగళగిరి, మేజర్ న్యూస్: చేనేత కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేనేత కార్మికుల మజూరి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచాలన్న డిమాండ్‌తో ఉద్యమం ముమ్మరమవుతోంది. ఈ నేపథ్యంలో చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ నాయకులు పాత మంగళగిరి మగ్గాల షెడ్యూల్లో ఉన్న కార్మికులతో సోమవారం సమావేశమై ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీన మంగళగిరి పట్టణంలో చేనేత కార్మికుల భారీ ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. కార్మికులందరూ సంఘటితంగా ఉండి ఉద్యమం చేస్తేనే వేతనాలు పెరుగుతాయని అన్నారు. ఈనెల 19వ తేదీతో గడువు ముగుస్తుందని, మరలా 40 శాతం వేతనాలు పెంచుకునేందుకు జరిగే ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 12వ తేదీ ఉదయం 9 గంటలకు పాత మంగళగిరి శ్రీ భద్రావతి సమేత భావనా ఋషి సేవాసంఘం కళ్యాణ మండపం వద్ద నుండి చేనేత కార్మికుల భారీ ర్యాలీ జరుగుతుందని తెలిపారు. అనంతరం మాస్టర్స్ వీవర్స్ అసోసియేషన్ వారికి మెమోరాండం అందజేయడం జరుగుతుందని తెలిపారు. కావున చేనేత కార్మికులు ఈ ప్రదర్శనలో ఐకమత్యంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ కమిటీ కన్వీనర్ పిల్లలమర్రి బాలకృష్ణ, కమిటీ సభ్యులు పి పిల్లలమర్రి నాగేశ్వరరావు, గుత్తికొండ ధనుంజయ రావు, జంజనం వెంకట సుబ్బారావు,రామనాథం పూర్ణచంద్రరావు, కూరపాటి కోటేశ్వరరావు, కౌతవరపు వెంకటేశ్వరరావు, జి వెంకటేశ్వరరావు, వి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు తీర్పు అమలు చేయని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి


**-సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ**



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్న గార్డులకు, వర్కర్లకు వెంటనే కోర్టు తీర్పు ప్రకారం ఎరియర్స్ చెల్లించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ అన్నారు. మంగళగిరి ఎయిమ్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎయిమ్స్ గేటు వద్ద జరుగుతున్న నిరసన శిబిరాన్ని సోమవారం ఆయన సందర్శించి సీపీఎం జిల్లా కమిటీ తరపున మద్దతు తెలియజేశారు. గతంలో పనిచేసిన సెక్యూరిటీ గార్డులకు, వర్కర్లకు రూ.69 లక్షలు ఎరియర్స్ చెల్లించాలని కోర్టు తీర్పు చెప్పినప్పటికీ ఇంతవరకు కాంట్రాక్టర్ చెల్లించకపోవడం దారుణమని అన్నారు. ఎయిమ్స్ యాజమాన్యం కలగజేసుకొని కాంట్రాక్ట్ ని పిలిపించి, యూనియన్ నాయకులతో చర్చలు జరిపి చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఎయిమ్స్ లో కార్మికులకు ఇలా అన్యాయం జరగడం దారుణమని అన్నారు. గత వారం రోజులుగా నిరసన కార్యక్రమం చేపట్టినప్పటికీ నిర్లక్ష్యంగా కాంట్రాక్టర్ వ్యవహరించడం సరికాదని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, వేముల దుర్గారావు, సిఐటియు తాడేపల్లి రూరల్ నాయకులు పి కృష్ణ, రైతు సంఘం నాయకులు కాజా వెంకటేశ్వరరావు నిరసన శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కే బుజ్జి బాబు, ఏ రవి, కే సతీష్, గాలి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# నిబంధనలను సడలించి పత్తి కొనుగోలు చేయాలి

పెదకూరపాడు మేజర్ న్యూస్: నిబంధనలను సడలించి ప్రత్తిని కొనుగోలు చేయాలని రైతు సంఘం, పెదకూరపాడు అభివృద్ధి వేదిక (పిడిఎఫ్) ఆధ్వర్యంలో ఆర్ ఐ ఎన్ వంశీకృష్ణ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం సోమవారం అందించారు. చాప్టర్ 2 ప్రకారం రైతు వద్ద ఉన్న ప్రత్తిలో తేమ శాతం 12 నుండి 20 శాతం వరకు పెంచాలన్నారు. రైతులు రాష్ట్రంలో ప్రత్తిని ఎక్కడైనా అమ్ముకోవచ్చును అనే పాత నిబంధనను కొనసాగించాలని, సాధ్యం కాని పక్షంలో కనీసం ఉమ్మడి జిల్లా వరకైనా అనుమతి మంజూరు చేయాలన్నారు. కపాస్ కిసాన్ యాప్ ను రద్దు చేసి వ్యవసాయ శాఖ ద్వారా ప్రత్తి అమ్మకాలకు అనుమతి పత్రాలు ఇవ్వాలన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాలను పెంచాలన్నారు. పెదకూరపాడు లో కూడా సిసిఐ కేంద్రాన్ని ఏర్పాటు చేసి కొనుగోలు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు దర్శి శేషారావు, ఎం మస్తాన్రావు, జాగర్లమూడి రఘుపతిరావు, బి శ్రీనివాసరావు, ఎం సురేష్, బిలాల్ పాల్గొన్నారు.



# కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేయాలి

**-కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు**



**మంగళగిరి, మేజర్ న్యూస్:** కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేయాలని కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు పేర్కొన్నారు. కాజా గ్రామ సచివాలయ అధికారులకు సోమవారం రైతాంగ , గ్రామ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ యజమాని సంతకంతో పని లేకుండా పంట రుణాలు కౌలు రైతులకు అందించాలని కోరారు. నూటికి 70 శాతం మంది కౌలు రైతులు సాగు చేసుకుంటున్నారని ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం కూడా కౌలు రైతులకు ఇవ్వాలని కోరారు. కాజ, పుల్లయ్య నగర్ ప్రాంతాలలో ఎంతో కాలంగా ప్రభుత్వ భూమిలో ఇల్లు వేసుకొని నివాసం ఉంటున్న వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. గ్రామాలలో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నదని చిన్న వర్షాలకు రోడ్లు చిత్తడిగా మారుతున్నాయని చెప్పారు. యాదవపాలెం ఏరియాలో చిన్న వర్షాలకు రోడ్లపైకి నీరు వచ్చి చేరుతుందని చెప్పారు. పశ్చిమ బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో మురుగునీరు వెళ్ళేందుకు కాజ వైపు మళ్ళిస్తున్నారని ఇది సవరించాల్సిన అవసరం ఉందన్నారు. అపార్ట్మెంట్ల లు పెరుగుతున్న నేపథ్యంలో వాటి నుండి వచ్చే మురుగునీరు లోతట్టు ప్రాంతాలపై పడుతున్నదని ఈ క్రమంలో డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టం కుదించే ప్రయత్నం చేస్తున్నదని, 33% పైన నష్టం ఉంటేనే లెక్కింపు చేస్తామని చెప్పడం సరికాదని శాతంతో పని లేకుండా నష్టపోయిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు అప్పికట్ల ప్రకాష రావు, ఆర్ల కోటేశ్వరరావు, ఆర్దల పున్నయ్య, చెన్నం వెంకటరావు, రైతు సంఘం మండల కార్యదర్శి తమ్మా ప్రసాద్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి కోటేశ్వరి, గోపాల్ రెడ్డి సత్యమారెడ్డి పాల్గొన్నారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**మంగళగిరి, మేజర్ న్యూస్:** నగరంలోని శ్రీ గంగా భ్రమరాంభ సమేత మల్లేశ్వరస్వామి దేవాలయ పరిసర ప్రాంతాల్లో చలికి వణుకుతూ ఇబ్బంది పడుతున్న పలువురు వృద్ధులకు ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వృద్ధులు చలి నుండి రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ఆరోగ్య సంబంధ సమస్యలు తలెత్తినప్పుడు సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి లేదా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సేవలు వినియోగించుకోవాలని సూచించారు.



# ఘనంగా జన చైతన్య ప్రాపర్టీస్ వారి అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్:** జన చైతన్య ప్రాపర్టీస్ అధినేత మాదల చైతన్య ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పట్టాభిపురంలోని స్వామి థియేటర్ ప్రాంగణంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవ కార్యక్రమానికి వేళా సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు. గురుస్వాములు రాంబాబు ,దేగల విశ్వేశ్వర రావు గార్ల ఆధ్వర్యంలో మహాపడి పూజ మహోత్సవం, స్వామి వారికి హారతి పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దప్పు శ్రీను స్వామి ఆధ్వర్యంలో గొప్ప భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణం...శరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో గుంటూరు నగరం మార్మోగింది. ఈ మహాపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మర ణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అయ్యప్ప స్వామి వారికి 18 పడిమెట్లకు పూజలు చేశారు. అయ్యప్ప స్వామి పూజ అనంతరం విగ్రహానికి పంచామృత అభిషేకం, కుంకుమ, చందన, పసుపు, భస్మాభిషేకాలను చేశారు. మహా మంగళహారతితో పూజ కార్యక్రమాన్ని ముగించారు.




## కుష్టు వ్యాధి ఎండిటి చికిత్సతో పూర్తిగా నయమవుతుంది

17 నుండి 30వరకు అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో స్పెషల్ డ్రైవ్

జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో లేప్రోసి కేసు డిటెక్షన్ కాంపెయిన్ (ఎల్ సిడిసి) కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం సర్వే పై రూపొందించిన ప్రచార పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఎల్ సిడీసీ ఈ నెల 17 నుండి 30 వ తేదీ వరకు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని ఆశా కార్యకర్త , పురుష వాలంటీర్ తో కూడిన టీమ్ ఇంటింటి సర్వే నిర్వహిస్తారన్నారు. జిల్లాలోని 5,56,616 గృహాలను 1167 టీములు సర్వే నిర్వహిస్తాయన్నారు. సర్వే ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి అవసరమైన మందులు ఉచితంగా అందించి చికిత్స చేస్తారన్నారు. ప్రతి పాథమిక ఆరోగ్య కేంద్రంలో యండిటి మందులు ఉచితంగా అందించబడతాయన్నారు. అనుమానిత లక్షణాలు వున్న ఎడల ఇంటింటి సర్వే చేయడానికి వచ్చినపుడు పరీక్షించుకోవాలన్నారు. కుష్టు వ్యాధి చికిత్సతో పూర్తిగా నయం అవుతుందని , ఇందుకు సంబంధించి చికిత్స ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ సర్వే ను ఉపయోగించుకోవాలని కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి , డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మి కుమారి , డియం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మీ, పిడి డీఆర్ డీఏ విజయలక్ష్మి , జిల్లా విద్యాశాఖాధికారి రేణుక , పశుసంవర్ధక శాఖ జె డి ఏ సత్యనారాయణ, జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. ఎస్.వి.రమణ, లీడ్ బ్యాంకు మేనేజర్ మహిపాల్ రెడ్డి, ఏడి మైక్రోఇరిగేషన్ వజ్రశ్రీ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ చక్రవర్తి, కలక్టరేట్ ఏఓ పూర్ణ చంద్రరావు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సుపరింటీండెంట్ మల్లేశ్వరి , తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ విజయవంతం చేయండి

ఎమ్మార్పీఎస్



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** చలో ఢిల్లీ విజయవంతం చేయడం ద్వారా దేశానికి ఎమ్మార్పీఎస్ ఒక దిక్సూచిలా నిలబడాలి అని కంచర్ల జానుబాబు మాదిగ అన్నారు. ప్రతి సంఘం తమ నేతలను కార్యకర్తలను తరలిస్తూనే ఒక్కొక్కరు ఒక్కో విద్యార్థినైనా తీసుకొని రావాలి నియోజకవర్గ మాదిగ సోదరులకు తెలిపారు. సామాజిక న్యాయం కోరుకునే అన్ని వర్గాల శక్తులను నవంబర్ 17న ఢిల్లీకి వచ్చేలా చూడండి అని పిలుపునిచ్చారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎస్సై అనిల్



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ముప్పాళ్ళ మండల నూతన ఎస్సైగా పి.అనిల్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలో శాంతి భద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానని, ప్రజలతో సఖ్యతగా ముందుకు సాగుతానని అయన తెలిపారు. చట్టవిరుద్ధమైన పనులు, నేరాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సహచరులు, స్థానికులు, పలువురు ఆయనను అభినందించారు.

## విద్యార్థుల అభివృద్ధికి ఎంతో కృషి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ భాష అభివృద్ధికి, ఉర్దూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నదని గుంటూరు మండల విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఖుద్దుస్, ఉర్దూ పాఠశాలల ఉపతనిఖీ అధికారి ఎండి ఖాసీం తెలిపారు. గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వ ప్రకటించిన యుపిఎస్సి ఫలితాలలో ఉర్దూ మీడియం విద్యార్థులు ఐఏఎస్ లుగా రాణించారని, ఉర్దూ భాష ప్రతి ఒక్కరూ నేర్చుకొని వారి జీవితానికి బంగారు బాట వేయాలని అన్నారు. సోమవారం గుంటూరు నగరంలోని చౌత్ర సెంటర్లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఉర్దూ మీడియం చదువుతున్న విద్యార్థినిలకు సెంటర్ ఫర్ మైనార్టీ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిపుణులైన ఉపాధ్యాయులచే తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వము ఉచితముగా అందించిన స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ భాషకు కల్పిస్తున్న సదుపాయాల్ని ఉపయోగించుకొని విద్యార్థులందరూ చక్కగా చదువుకోవాలని ఉర్దూకు మంచి భవిష్యత్తు ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి పద్మజ, సీనియర్ ఉపాధ్యాయులు అబ్దుల్ ఖయ్యుమ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది

కలెక్టర్ కృతిక శుక్ల
శాసనసభ్యులు యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** పిడుగురాళ్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ ఆధ్వర్యంలో జానపాడు రోడ్డు లోని అమరలింగేశ్వర ఎంటర్ప్రైజెస్, లక్ష్మీ గణపతి కాటన్ మిల్ లో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రం ను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురజాల నియోజకవర్గంలో మొదటి సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 11 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వచ్చే ఐదు రోజులలో అన్ని సెంటర్లను ప్రారంభించటం జరుగుతుందన్నారు. గత సంవత్సరం సీసీఐ ద్వారా 20 శాతం పత్తిని కొనుగోలు చేయటం జరిగిందన్నారు. సిసిఐ కొన్ని నిబంధనలను మార్చటం మూలంగా ముందుగానే సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మారిన నియమ నిబంధనలను గ్రామస్థాయి వ్యవసాయ అధికారులు, ఆదర్శ రైతులు, రైతులకు అవగాహన కల్పించేందుకు ముందుగా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సీఎం యాప్ రిజిస్టర్ చేసుకోవడం ఎలా చేయాలి, స్లాట్ ఏ విధంగా బుక్ చేయాలి వంటి విషయాలను మార్చడం జరిగిందన్నారు. ప్రత్తి ఎక్కువగా ఏ గ్రామంలో పండిస్తున్నారో ఆ గ్రామాలలో సీసీఐ కొత్త నిబంధనల గురించి రైతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. గత సంవత్సరం నవంబర్ 21న నుంచి కొనుగోలు మొదలుపెట్టగా ఈ సంవత్సరం ముందుగానే ఈ నిబంధన మూలాన రైతులకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ముందుగానే కొనుగోలు ప్రారంభించడం జరిగిందన్నారు. పల్నాడు జిల్లాలో గత సంవత్సరం 20వేల హెక్టార్లు పత్తి వేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం 20 వేల హెక్టార్లలో అధికంగా ప్రతి వేయటం జరిగిందన్నారు. గత సంవత్సరం 35 వేల మెట్రిక్ టన్నులు సీసీఐ ద్వారా కొనుగోలు చేయటం జరిగిందన్నారు. కనీస మద్దతు ధర క్వింటాకు ఎనిమిది వేల రూపాయలు చొప్పున కొనుగోలు చేయటం జరిగిందన్నారు . సీసీఐ నిబంధనల ప్రకారం 8 నుంచి 12%తేమశాతం, కామ్ కిసాన్ యాప్ లో స్లాట్ బుకింగ్ వస్తుందన్నారు, సీసీఐ సెంటర్ కు ఏరోజున, ఏ టైంకు ప్రత్తి తీసుకు రావాలనే విషయాలు ఆర్ బికె ల ద్వారా రైతులకు తెలియజేయడంజరుగుతుందన్నారు. జిల్లా అధికారులు, డివిజన్, మండల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ప్రతి రైతు ఈయొక్క సీసీఐ కేంద్రాలను ఉపయోగించు కోవాలని కోరారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ గురజాల నియోజకవర్గంలో పిడుగురాళ్ల, బ్రాహ్మణపల్లి, గురజాల లలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సీసీఐ కేంద్రాలలో ఎలాంటి చిన్న పొరపాటు జరగకుండా రైతులకు అన్యాయం జరగకుండా



చూడటం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాలలో రాజకీయ ప్రమేయం లేకుండా రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో అక్రమాలు సీసీఐకు కొనుగోలు కేంద్రాల్లో జరిగాయి అన్నారు. ఈ సంవత్సరం ప్రత్తి మద్దతు ధర కూడా 8 వేల రూపాయలుగా నిర్ణంచటం జరిగిందన్నారు.తఫాను మూలంగా ప్రత్తి పంట కొంత మేర ఇబ్బంది కలిగింది దాని గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. గురజాల నియోజక వర్గంలో మిరప, ప్రత్తి, వరి పండించడంలో ప్రసిద్ధి అన్నారు. దాచేపల్లిలో మిర్చి కొనుగోలు కేంద్రాన్ని, ప్రత్తి కొనుగోలు కేంద్రాలను, మార్కెట్ యార్డ్ ద్వారా వరి పంటను కొనటం జరుగుతుందన్నారు. ప్రభుత్వం రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అన్ని విధాల చర్యలను తీసుకుంటుందన్నారు. ఈ కేంద్రాలను రైతులు ఉపయోగించు కోవాలన్నారు. గురజాల ఆర్డీవో మురళీకృష్ణ, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ఉపేంద్ర కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ తురకావీరాస్వామి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు పిల్లి చెన్నారావు, ఉన్నం నాగమల్లేశ్వర రావు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రతీ పనికీ ఓ రేటు ఫిక్స్..!

**మొదటి పేజీ తరువాయి**

అసలు ఓనర్‌లు వచ్చి ఇదేంటి ఇలా ఎందుకు జరిగిందంటూ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను ప్రశ్నిస్తే.. తమకు తెలియదని కోర్టుకు వెళ్లి తేల్చుకోండి అంటూ తిరుగు సమాధానం సిగ్గులేకుండానే నవ్వుతూ జవాబు ఇస్తున్నారు. అమరావతి రాజధాని ప్రారంభం కావడంతో అప్పటి నుండి ఇప్పటివరకు అనేక స్థలాలకు డబుల్ రిజిస్ట్రేషన్ జరగడంతో రాజధాని పరిధిలో స్థలం కొనుగోలు చేయాలన్న, అమ్మాలన్నా అసలు యజమానుదారులు, నిజమైన కొనుగోలుదారులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురు కావలసి వస్తోంది.

ప్రతి పనికీ రేటు పెడుతున్నారు. గుంటూరులోని ఆర్ ఓ లోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలోనూ, పొరటిపాడు సబ్ రిజిస్టర్ కార్యాలయంలోనూ, నల్లపాడు సబ్ రిజిస్టర్ కార్యాలయంలోనూ, తాడికొండ సబ్ రిజిస్టర్ ర్యాలయంలోనూ, ఫిరంగిపురం సబ్ రిజిస్టర్ కార్యాలయంలోనూ, కొనుగోళ్లు పెద్ద మొత్తంలో జరుగుతున్న మంగళగిరి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలోనూ, అలాగే తుళ్లూరు, తెనాలి, పొన్నూరు, చేబ్రోలు, ప్రత్తిపాడు సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించ డంతో క్రయవిక్రయదారులు బెంబేలెత్తిపోతున్నారు.అధికారికి, సిబ్బందికి అనుకూలమైన రైటర్ డాక్యుమెంట్ తెస్తే రికార్డు సరిగా లేకపోయినా పనులు జరుగుతున్నాయి. మరోవైపు మధ్యవర్తిత్వం ద్వారా వస్తేనే రిజిస్ట్రేషన్లు చేయడానికి అధికారులు సమ్మతిస్తున్నారు. నేరుగా వచ్చి కలిసి డాక్యుమెంట్ అందజేస్తే తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రిజిస్ట్రార్ కార్యాలయంలో చలానా చెల్లించినా ఈసీ పొందాలంటే రూ.200 నుంచి రూ.500 సమర్పించుకోవాల్సిందే. అరగంటలో కావాలంటే అర్జెన్సని బట్టి రూ.1000 లకు పైగానే ఈసీ ధర పలుకుతుంది. నకలు తీసుకోవాలంటే(పబ్లిక్ కాపీ) రూ.200 మార్కెట్ విలువ ధ్రువీకరణ పత్రం కోసం రూ. 100 నుంచి రూ. 200 అదనంగా ముట్టజెప్పాల్సిందే. ఇవి కాక డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం అయితే ఫీజు టు ఫీజు షరామామూలే. గతంలో డాక్యుమెంట్ విలువను బట్టి జీరో పాయింట్ 5% తీసుకుంటే ఇప్పుడు డాక్యుమెంట్ వాస్తవ పరిస్థితి, వారికి ఉన్న అర్జెన్సిని బట్టి డాక్యుమెంట్ చార్జీలు లక్షల్లోనే పలుకుతుండడం విశేషం. భూములు, ఆస్తుల కొనుగోళ్ల వ్యవహారంలో ప్రభుత్వానికి చెల్లించే 7.5 శాతం నగదు చలానా రూపంలో చెల్లిస్తారు. ప్రతి డాక్యుమెంట్ పైన దాని విలువ ఆధారంగా 0.5 శాతం రిజిస్ట్రార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ వసూలు చేస్తున్నారు. కానీ డాక్యుమెంట్ రైటర్లు డాక్యుమెంట్ యొక్క వాస్తవ పరిస్థితిని బట్టి భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారు.ప్రతీ రోజూ రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది అంతా కలిసి వాటాలు పంచుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

### ప్రతి పొరపాటుకు మూల్యం చెల్లించుకోవాల్సిందే..

సెల్ఫ్ సవరణలో తప్పులు దొర్లినా, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ లేకపోయినా, భర్త భార్యకు, తండ్రి కుమారుడికి, తల్లి కూతురికి, బిడ్డ తల్లిదండ్రులకు గిఫ్టుగిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసే క్రమంలోనూ, పూర్వార్జిత స్థలం అనుభవంలో ఉండి సదువు స్థలానికి ఇంటి పన్ను, కుళాయి పన్ను, కరెంటు మీటర్, గ్రంథాలయ పన్ను ఇలా అన్నీ ఉన్నా, ఏదైనా మిస్ ఐనా కస్టమర్లు అవసరాలను బట్టి, ఎమర్జెన్సీని బట్టి రూ.10 వేల నుంచి రూ. లక్షల్లో డిమాండ్ చేస్తున్నారని క్రయవిక్రయదారులు లబోదిబోమంటున్నారు. అంతే కాక పొలాల తాకట్టు(మార్ట్ గేజ్) పెట్టి రుణాలు రుణాలు పొందుతున్న రైతులనూ, చిన్న సన్న కారు వ్యక్తులు ఇళ్లను తాకట్టు(మార్ట్ గేజ్) పెట్టి చేసే రిజిస్ట్రేషన్ లనూ వదలడం లేదు. కనీసం రూ.5000 వరకు లంచం ముక్కు పిండిమరీ వసూలు చేస్తున్నారనే ఆరోపణలు గుంటూరులో వినిపిస్తున్నాయి.






### ఎనీ వేర్ కు సహకరించని అధికారులు...

రాష్ట్ర ప్రభుత్వం ఆస్తుల బదలాయింపు ప్రక్రియ వేగవంతం చేయడం కోసం, కొనుగోలు దారులకు, అమ్మకం దారులకు శ్రమ తగ్గించడం కోసం, ఖర్చు తగ్గించడం కోసం శ్రమ కోర్చి భారీ మొత్తంలో నిధులను వెచ్చించి ఎనీవేర్ ప్లాట్ ఫామ్ సౌకర్యాన్ని రిజిస్ట్రేషన్ శాఖ అందుబాటులోకి తీసుకువచ్చింది ఈ ప్రక్రియలో భాగంగా ఆస్తి కొనుగోలుదారులు ఏ ప్రాంతంలో ఉంటేరిజిస్ట్రేషన్ శాఖ అందుబాటులోకి తీసుకువచ్చింది.ఈ ప్రక్రియలో భాగంగా ఆస్తి కొనుగోలుదారులు ఏ ప్రాంతంలో ఉంటే ఆ ప్రాంతంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముగించవచ్చు. ఈ ప్రక్రియకు ఎనీ వేర్ సాఫ్ట్వేర్ సహకరిస్తుంది. ఆస్తులు ఏ ప్రాంతంలో ఉన్న కొనుగోలుదారులు అమ్మకం దారులు దూరంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో మారుమూలలకు వెళ్లి కూడా రిజిస్ట్రేషన్ ప్రక్రియను విజయవంతంగా ముగించవచ్చు. ఎనీవేర్ సాఫ్ట్ వేర్ ను కూడా అవకాశం గా మలుచుకున్న రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు మీరున్నచోట కాలు కదపకుండా రిసీవ్ చేస్తున్నందుకు గాను మాకు అధిక మొత్తంలో చెల్లించాలని స్టాంప్ రైటర్ ద్వారా బేరసాల కుదుర్చుకొని రిజిస్ట్రేషన్ తంతును ముగిస్తున్నారు. అదేరోజు రిజిస్ట్రేషన్ చేయకుండా అటువంటి రిజిస్ట్రేషన్ ఒకటి రెండు రోజులు పెండింగ్ పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ముందుగా స్లాట్ బుకింగ్ చేసుకున్నప్పటికీ అమ్మకం దారులకు ఇబ్బందులు తప్పడం లేదు.



# ప్రజలకు మేలైన సేవలు అందించాలి

**మొదటి పేజీ తరువాయి**



**సత్తెనపల్లి , మేజర్ న్యూస్:** పూదోట ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు మెరుగైన సేవా కార్యక్రమాలు నిర్వహించాలని నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ సూచించారు. సోమవారం నరసరావుపేట రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పూదోట ఫౌండేషన్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయ సలహాలు ,ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహించటం మంచిదన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు దరువూరి నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు , ప్రజాప్రతినిధులు,వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర ,జిల్లా నియోజకవర్గ ,పట్టణవార్డు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సంతృప్తి స్థాయి మెరుగుపడాలి

**మొదటి పేజీ తరువాయి**



విచారించి పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్ లో వున్న సి.ఎం.ఓ. గ్రీవెన్స్ ను వెంటనే పూర్తి చేయాలన్నారు. మళ్లీ మీద రిపీటెడ్ గా ఫిర్యాదులు అందితే సమస్యలు పరిష్కారం చేయండి అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడి డీఆర్ డీఏ విజయలక్ష్మి , జిల్లా విద్యాశాఖాధికారి రేణుక , పశుసంవర్ధక శాఖ జె డి ఏ సత్యనారాయణ, జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి, లీడ్ బ్యాంకు మేనేజర్ మహిపాల్ రెడ్డి, ఏడి మైక్రోఇరిగేషన్ వజ్రశ్రీ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ చక్రవర్తి, కలక్టరేట్ ఎఒ పూర్ణ చంద్రరావు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సుపరింటీండెంట్ మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీటిని ఒడిసి పడదాం.. జీవనాధారం పెంచుదాం



**మొదటి పేజీ తరువాయి**

సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరులో మూడవ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం మంచి పథకాలు అమలు చేస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి మంచి విజన్ తో ఆ పథకాలను చక్కగా ఉపయోగించుకుని దేశంలోనే ఆదర్శంగా ఉండాలని, ముందు వరసలో నిలబడాలనే ఆశయంతో అడుగులు వేస్తున్నామని చెప్పారు. అభివృద్ధికి మన రాష్ట్రం, మన ప్రాంతం నుండి మంచి భాగస్వామ్యం ఉండాలని ఆశిస్తున్నానని తెలిపారు. జూలై నుండి సెప్టెంబర్ వరకు మంచి వర్షాలు కురుస్తాయని, ఆ వర్షపు నీటిని ఒడిసి పట్టి అభివృద్ధికి, జీవనోపాధికి అడుగులు వేయాలని పేర్కొన్నారు. ప్రతి ఏడాది 1700 క్యూబిక్ మీటర్ల నీటి అవసరం ఉందని గుర్తించడం జరిగిందని, అంతకంటే తక్కువ నీరు ఉంటే నీటి కొరతగా పరిగణించడం జరుగుతుందని అన్నారు. నీటి భద్రత - జాతీయ భద్రతగా ప్రధాని పరిగణిస్తున్నారని తెలిపారు. ఇందుకుగాను వాటర్ షెడ్ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. నీటిని సద్వినియోగం చేసుకోవడం వల్ల వివిధ రంగాల్లో ఆరు రెట్ల ఉత్పాదకత సాధించవచ్చని చెప్పారు. రెండు, మూడు పంటలు వేసుకునే అవకాశం ఉందని, భూగర్భ జలాలు కనీసం మూడు మీటర్ల పెరుగుదల ఉంటుందని అన్నారు. 2021 నుంచి 26 సంవత్సరం వరకు వాటర్ షెడ్ 2.0ను రూ.13 వేల కోట్లతో అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం సమీకృత విధానంలో చేపట్టుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు మేథో మదనం జరగాల్సిన అవసరం ఉందని వివరించారు. శాఖల మధ్య సమన్వయం, సహకారం అవసరమని, అలా కాకపోతే అమలులో జాప్యం జరిగే అవకాశాలు ఉంటాయని చెప్పారు. ప్రజలకు, సమాజానికి అవగాహన లేకపోవడం వలన ప్రయోజనాలు కోల్పోయే అవకాశాలు ఉంటాయని చెప్పారు. ప్రభుత్వ పరంగా చేపట్టిన పనులు నిర్వహణ అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవలసిన అవసరాన్ని గుర్తుచేశారు. వాటర్ షెడ్ పథకాల అమలు ప్రాధాన్యతను నొక్కి చెపుతూ కరువు తాండవించే ప్రాంతాలకు ఎక్కువ ప్రాధాన్యత అవసరం అన్నారు. ప్రతి ఏడాది కనీసం 25 వేల వరకు చెరువులు పునఃనిర్మాణం చేయుట వరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల భాగస్వామ్యం, సమన్వయం, అవగాహనతో అద్భుత ఫలితాలు సాధించవచ్చని, జీవనోపాధులకు బాటలు వేయవచ్చని అన్నారు. వెంగళాయపాలెంలో వాటర్ షెడ్ మహోత్సవ్ లో భాగంగా అమృత్ సరోవర్ క్రింద 21 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువును ఆహ్లాదకరంగా తయారు చేయడమే కాకుండా చుట్టూ చక్కటి ఉద్యాన వనంగా తీర్చిదిద్దడం జరిగిందని, చిన్నారులకు క్రీడా పరికరాలను, యోగ, వ్యాయామం చేయుటకు అనుగుణంగా పనులను చేపట్టామని, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ భూ సంస్కరణల విభాగం కార్యదర్శి మనోజ్ జోషి మాట్లాడుతూ ప్రభుత్వం దేశంలో నలుమూలలకు నీటి వసతులు కల్పనకు వాటర్ షెడ్ ద్వారా నిధులు సమకూర్చుతుందన్నారు. ఇందుకు స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేస్తున్నామని చెప్పారు. కొన్ని రాష్ట్రాలు త్వరగా మంచి పనులు పూర్తి చేస్తున్నాయని ప్రశంసించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ నీటి వసతులను పునరుద్ధరణ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా “ఎన్స్యూరింగ్ వాటర్ సెక్యూరిటీ, నర్చరింగ్ వేస్ట్ లాండ్, ఎంపవరింగ్ రూరల్ లైవ్లి హుడ్స్” రాజస్థాన్” అనే పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ జాయింట్ సెక్రెటరీ నితిన్ కడే, రాష్ట్ర పంచాయతీ రాజ్ సంచాలకులు మైలవరపు కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అదనపు కమిషనర్ సి.పి.రెడ్డి, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, గ్రామీణ అభివృద్ధి శాఖ వాటర్ షెడ్ విభాగం సంచాలకులు వై.వి.కె. షణ్ముఖ కుమార్, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పెదకాకాని మండలంలో నేటితో అరాచక పాలన అంతం

## -ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రజాధనాన్ని దోచుకొని పంచుకుంటున్న వైకాపా అరాచక పాలనకు నేటితో తెరపడిందని ఎంపీపీ పై అవిశ్వాసం నెగ్గటంతో పెదకాకానిలో ప్రజాస్వామ్యం రక్షించబడిందని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు సోమవారం పెదకాకాని మండల పరిషత్ కార్యాలయంలో టిడిపి, వైసిపి లో ఉన్న ఎంపీటీసీలకు పెదకాకాని ఎంపీపీ పనితీరు నియంత్రత్వ ధోరణిలకు వ్యతిరేకంగా జరిగిన అవిశ్వాస కార్యక్రమం అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అప్పటి ఎమ్మెల్యే రోశయ్యను అడ్డుపెట్టుకొని ఎంపీపీ అనేక అరాచకాలు చేసినట్లు ప్రభుత్వ పథకాల్లో అవినీతి పాల్పడినట్లు తెలిపారు గత ప్రభుత్వ హయాంలో వైస్సార్ జలకళలో బోర్లు వేసే టెండర్ ఓ గుత్తేదారుకు వచ్చిన సమయంలో తనకు పర్సంటేజ్ ఇవ్వాలని బెదిరించారని దీంతో ఆ గుత్తేదారు ఆ టెండర్ వదులుకున్నారని ఆ సమయంలో ఉప్పలపాడుకు చెందిన వైకాపా నాయకుడు భార్య పేరు మీద ఓ కంపెనీ సృష్టించి ఈ బోర్లను వేసి టెండర్ను చేజించుకుని అవినీతికి పాల్పడినట్లు తెలిపారు అనుమర్లపూడి గ్రామంలో 40 ఏళ్లుగా దళితులకు అక్కడి పదిమందికి భూవివాదం నడుస్తుందని ఎంపీపీ వారిని బెదిరించి కోర్టులో ఉన్న కేసులను ఉపసంహరించుకునేలా చేసి ప్రభుత్వ భూములకు సంబంధించి జీవో విడుదలైన వెంటనే ఎమ్మెల్యే బినామీ దారుల పేర్లపై ఆ భూములను రిజిస్ట్రేషన్ చేయించినట్లు తెలిపారు పదవి పోవడంతో ప్రస్తుతం వైకాపా నేత ముసలి కన్నీరు కార్చడం దారుణం అన్నారు. గత పంచాయతీ ఎన్నికల్లో గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన గౌడ వ్యక్తి పది ఓట్ల తేడాతో గెలిస్తే కరెంటు తీయించి తనకు అనుకూలమైన వ్యక్తికి రెండు ఓట్ల మెజార్టీ వచ్చినట్టు ప్రకటన విడుదల చేయించిన ఘనుడు తొలి మిల్లి శ్రీనివాసరావు అని అన్నారు అప్పుడు బీసీకి అన్యాయం చేయలేదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అనుమర్లపూడి గ్రామం ప్రభుత్వ చెరువులో క్వారీ పరిశీలనకు వెళ్తుంటే దాడులు చేయించలేదా అన్నారు రెవెన్యూ అధికారులను బెదిరించి ఆ గ్రామంలో వేరొకరు భూమిని తన కుమార్త పేరుపై ప్రభుత్వ రికార్డ్ లో ఎక్కించుకోలేదా అని ప్రశ్నించారు వైకాపా ఐదేళ్ల కాలంలో అనేక దౌర్జన్యాలు దోపిడీలకు ఎంపీపీ కారకుడు అయినట్లు పేర్కొన్నారు అలాంటి వారు నేడు బడుగు బలహీన వర్గాల గురించి వైకాపా నాయక మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. ఇటీవల పెదకాకాని యువజన నగర్ లో కమ్యూనిటీ హాల్ శంకుస్థాపనలో వైకాపా సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపీటీసీలు వచ్చి కొబ్బరికాయ కొట్టిన తాము అడ్డు చెప్పలేదని దీంతోపాటు పెదకాకాని రోడ్డు విస్తరణ పనులకు సంబంధించిన శిలాఫలకం ప్రారంభత్సవంలో పెదకాకాని గ్రామం సర్పంచి జడ్పిటిసి వచ్చి కొబ్బరికాయ కొట్టిన స్వాగతించామని ఇది కదా బడుగు బలమైన వర్గాలపై తెలుగుదేశంకున్న ప్రేమ అని ఆయన స్పష్టం చేశారు. ఎంపీపీ కు వ్యతిరేకంగా జరిగిన అవిశ్వాస తీర్మానం ఆమోదం లభించడం సంతోషంగా ఉంది ఇది ధర్మం గెలిచిన రోజుగా తాను భావిస్తున్నట్టు చెప్పారు. వైకాపా హాయంలో డివిసి ఆసుపత్రిని అప్పటి నాయకులు లాక్కోవాలని చూసిన తను కోర్టుకు వెళ్లి రక్షించుకున్నట్లు చెప్పారు. త్వరలో డివిసి ఆసుపత్రిని వైద్య కళాశాలగా మార్చటానికి శ్రమిస్తున్నానని చెప్పారు. పెదకాకాని ఎంపీపీ పదవి బీసీ యాదవులకు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. త్వరలో జరిగే సార్వత్రిక స్థానిక ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నానని పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ చెప్పారు. ఈ సమావేశంలో పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి మొహమ్మద్ మోసిన్ పొన్నూరు యార్డు వైస్ చైర్మన్ తాళ్ళ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మీ డబ్బు - మీ హక్కు ద్వారా ఆర్థిక రంగంలోని పెండింగ్స్ క్లైమ్స్ చేసుకోండి

## జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఆర్థిక రంగంలో క్లైమ్ చేయని ఆస్తుల ఆర్థిక అవగాహన పై కేంద్ర ఆర్థిక శాఖ " **మీ డబ్బు - మీ హక్కు** " (యువర్ మనీ - యువర్ రైట్) పేరుతో దేశ వ్యాప్త ప్రచారం నిమిత్తం రూపొందించిన పోస్టర్ ను సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మి కుమారి, లీడ్ బ్యాంకు మేనేజర్ మహిపాల్ రెడ్డి తో కలసి ఆవిష్కరించారు. జిల్లాలో 7,18,055 రిటైల్ ఖాతాలలో రూ.120 కోట్లు, 24,221 ఇన్స్టిట్యూషన్స్, ఆర్గనైజేషన్ ఖాతాలలో రూ. 22.02 కోట్లు , 6,672 గవర్నమెంట్ ఖాతాలలో రూ.7.03 కోట్లు మొత్తం రూ. 149.47 కోట్లు అన్ క్లైమ్డ్ డిపోజిట్స్ వున్నాయని ఎల్ డి యం పేర్కొన్నారు. బీమా పాలసీ క్లైమ్స్ , బ్యాంక్ డిపాజిట్లు , డివిడెండ్ లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్ రాబడులతో సహా ప్రజలు క్లైమ్స్ చేయని ఆర్థిక ఆస్తులు క్లెయిమ్ చేసేందుకు " మీ డబ్బు %-% మీ హక్కు " అనే నినాదంతో ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పిడి డీఆర్ డీఏ విజయలక్ష్మి , జిల్లా విద్యాశాఖాధికారి రేణుక , పశుసంవర్ధక శాఖ జె డి ఏ సత్యనారాయణ, జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి, ఏడి మైక్రోఇరిగేషన్ వజ్రశ్రీ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ చక్రవర్తి, కలక్టరేట్ ఏఓ పూర్ణ చంద్రరావు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సుపరింటీండెంట్ మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# ఏ.పీ ఎన్.జి.జి.ఓ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎస్ పి ఎస్ సూరి, సిహెచ్ కళ్యాణ్ కుమార్




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగర ఏ.పీ ఎన్.జి. జి.ఓ సంఘం ఎన్నికలు సోమవారం నాడు స్థానిక ఎన్జీవో కల్యాణ మండపంలో ఏకగ్రీవంగా జరిగాయి. నగర అధ్యక్షుడిగా ఎస్ పి ఎస్ సూరి(వైద్య, ఆరోగ్య శాఖ) కార్యదర్శిగా సిహెచ్ కళ్యాణ్ కుమార్(వాణిజ్య పన్నుల శాఖ), కోశాధికారిగా కోటేశ్వరరావు (జి.జి.హెచ్) అసోసియేట్అధ్యక్షులు గా డాక్టర్ వి. విజేత ఉపాధ్యక్షులుగా కె. చిన్నారావు, బి. సాంబశివరావు, ఎస్. రామకృష్ణారావు, పీ.వీ భావనారాయణ మహిళా ఉపాధ్యక్షు రాలుగా బి.విజయలక్ష్మి కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎన్. రామకృష్ణారావు సంయుక్త కార్యదర్శిగా ఎం. శ్రీనివాసరావు, డి.వి మురళీకృష్ణ, బి. దుర్గారావు జి.పాండు రంగారావు, బి అంకమ్మ రావు, మహిళా సంయుక్త కార్యదర్శిగా పి సునీత, డి.ఇ.సి మెంబర్లుగా ఎం. శ్రీనివాసరావు టీవీ శ్రీనివాస రావు, ఎం.రత్న కుమారి పి.వి నారాయణమ్మ, ఎం.నాగ పావని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షులు డి.డి నాయక్, సహాయ ఎన్నికల అధికారిగా అమరావతి యూనిట్ అధ్యక్షులు అశోక్ కుమార్ లు వ్యవహరించారు. నామినేషన్ కార్యక్రమానికి ముందుగా భారీ సంఖ్యతో ఉద్యోగులతో ర్యాలీ జరిగింది. నూతన కార్యవర్గమును జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు, కార్యదర్శి శ్యాంసుందర్ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగూరు షరీఫ్ లు పూల మాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి డి.డి నాయక్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీధర్ రెడ్డి కృష్ణ కిషోర్ సయ్యద్ జానీబాషా, వెంకటరెడ్డి విజయ్ తాలూకా సంఘ నాయకులు హనుమంతరావు మణి రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా గ్రీవెన్స్ కు 5 అర్జీలు...



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ఐదు అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ రామా అప్పలనాయుడు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు మున్సిపల్ ఇంజనీర్ పి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ఈ సేవ భవనం లో ఇనుప మంచాలను తొలగించాలని, రోడ్డు ఎత్తుతో పెంచి కాలువ నిర్మాణం చేపట్టాలని, మంచినీటి సరఫరా ,సక్రమంగా జరిగే విధంగా చూడాలని, బస్టాండ్ సమీపంలో కొత్త స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి పట్టణంలో రోడ్డు విస్తరణ చేసి ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని వంటి సమస్యలు చెట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రజల సమస్యలకు సంబంధించి అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలిపారు. సంబంధిత విభాగాల అధిపతులకు పంపించి వీలైనంత త్వరలో సమస్యలు పరిష్కరించే విధంగా చూస్తామని అన్నారు. కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**తెనాలి, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘ పరిధిలో వైకుంటపురం నుండి వీఎస్ఆర్ అండ్ ఎన్వీఆర్ కళాశాల వంతెన వరకు ప్రధాన రహదారి సెంటర్ లైటింగ్ ను మున్సిపల్ కమిషనర్ రామా అప్పలనాయుడు, మున్సిపల్ ఇంజనీర్ పి శ్రీకాంత్ తో కలిసి పరిశీలించి సిబ్బందికి పలు చేశారు. కొన్ని స్ట్రీట్ లైట్లు వెలగకపోవడానికి గమనించిన ఆయన వెంటనే మరమ్మతులు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రధాన రహదారిలో పట్టణానికి తలమానికంగా ఉన్న లైటింగ్ ను పరిశీలించడం జరిగిందని తెలిపారు. పట్నంలో ఎక్కడైనా వీధి దీపాల సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫైకస్ పార్క్ ను సందర్శించిన కమిషనర్



**తెనాలి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కమిషనర్ రామా అప్పలనాయుడు సోమవారం పట్టణంలోని ఒకటో వార్డులోని మున్సిపల్ ఫైకాస్ పార్క్ లో జరుగుతున్న పనులను మున్సిపల్ ఇంజనీర్ పి శ్రీకాంత్ తదితరులతో కలిసి పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పార్కు అభివృద్ధికి కావలసిన పరికరాల ను వెంటనే ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్కును మరింత అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ సూచనల మేరకు పార్కులో రకరకాల మొక్కలను ఏర్పాటు చేయనున్నట్లు దానితోపాటు పార్క్ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. సంక్రాంతి నాటికి పార్కును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురానున్నట్లు ఆయన చెప్పారు. డిఈ శ్రీనివాసరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గుంటూరు ఛానల్ లో యువకుడు గల్లంతు

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి కాలనీ సమీపంలో ని గుంటూరు ఛానల్ లో స్నానం చేసేందుకు వెళ్లిన ఓ యువకుడు గల్లంతయ్యాడు. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... తాడేపల్లి కి చెందిన ఎం.ఏసుబాబు (22) అనే యువకుడు మరో గుర్తు తెలియని యువకుడు ఇరువురూ భవానీ మాల ధరించి ఉన్నారు. భవన నిర్మాణ పని నిమిత్తం సోమవారం తాడేపల్లి నుంచి లక్ష్మీ నృసింహ స్వామి కాలనీకి వచ్చారు. మధ్యాహ్నం సమీపంలోని గుంటూరు ఛానల్ లో స్నానం ఆచరించేందుకు దిగారు. ఈ నేపథ్యంలో ఏసుబాబు నీటి ఉధృతి లో కొట్టుకుపోయి గల్లంతు కాగా మరో యువకుడు ప్రాణాలతో బయటపడ్డాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పట్టణ పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకుని గుంటూరు ఛానల్ లో గల్లంతైన ఏసుబాబు ఆచూకీ కోసం అగ్నిమాపక, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. అయితే గుంటూరు ఛానల్ లో నీటి ఉధృతి ఎక్కువగా ఉండటంతో పాటు చీకటి పడిపోవడంతో మంగళవారం తిరిగి గాలింపు చర్యలు చేపట్టనున్నట్లు పట్టణ ఎస్ఐ రవీంద్ర నాయక్ తెలిపారు.

## శివనామస్మరణతో మారుమోగిన శివాలయాలు శివాలయాలకు పోటెత్తుతున్న భక్తులు

### శ్రీ గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో పోటెత్తిన భక్తులు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** కార్తీక మూడవ సోమవారం సందర్భంగా పిడుగురాళ్ల లో శ్రీ గంగా పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండి భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉదయాన్నే దేవస్థానం ప్రధాన అర్చకులు చందలూరి శ్రీనివాసశర్మ,శిష్యులు దుర్గా చారి ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి దివ్యమైన మంగళహారతులు ఇచ్చి ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం దేవస్థానం అధ్యక్షులు చింత శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ నిర్వహించారు. అనంతరం కార్తీక సోమవారం పురస్కరించుకొని మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద పంపిణీ నిర్వహించడం జరిగింది.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** గుర్తుతెలియని సుమారు 30 నుండి 40సం. ల మధ్య వయస్సు కలిగిన వ్యక్తి పల్నాడు జిల్లా ,పిడుగురాళ్ళ పట్టణంలో సితారా రెస్టారెంట్ వెనుక గల పోరంబోకు పొలాల్లో చనిపోయి వున్నాడని. పై వ్యక్తిని గుర్తించినవారు పిడుగురాళ్ళ పోలీసు స్టేషన్ సీఐ వెంకట్రావు 9440796236 కు, పిడుగురాళ్ళ టౌన్ యస్ ఐ శివనాగరాజు 9381298419 నంబర్ల కు తెలియజేయగలరు. ది. 09.11.2025 వ తేదిన పిడుగురాళ్ళ పట్టణములో దాచేపల్లి రోడ్డు నందున్న సితార రెస్టారెంట్ నేనుక ఉన్న పొలాలలో తురకా ఆంజనేయులు అనునతను కౌలుకు సాగు చేయుచున్న వారి పొలంనకు దక్షిణం ప్రక్కన ఉన్న పోరంబోకు స్థలములో ఊరు పేరు తెలియని సుమారు 35 నుండి 40 సం.రాల మధ్య వయస్సు గల మగ మనిషి చనిపోయి ఉన్నాడని తురకా ఆంజనేయులు అను అతని ఫ్రిర్యాది మేరకు కేసు నమోదు చేసి శవమును గురజాల ప్రభుత్వ శావాగారము నందు పెట్టించినట్లు పోలీసు వారు తెలిపారు.

## ఆలయంలో స్వచ్ఛత ,సేవా కార్యక్రమాలు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని అచ్చంపేట రోడ్డు నందుగల శ్రీ దుర్గా అన్నపూర్ణ సమేత శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో హెల్ప్ ఫౌండేషన్ , టీచర్ మస్తాన్ ఐటిఐ కాలెజీ ల ఆధ్వర్యంలో దేవాలయాన్ని శుభ్రపరిచి శుద్ధి చేయడం జరిగింది. సోమవారం కార్తీక మాసాన్ని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణమంతా వ్యర్థాలతో నిండిపోయింది.ఈ సందర్భంగా లిహెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవా తత్పరతను మేలుకొలిపేలా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రము లో టీచర్ మస్తాన్ ఐటిఐ కాలేజీ సిబ్బంది, శ్రావణి, అర్చకులు చదలవాడ సుబ్రహ్మణ్య శర్మ ,విద్యార్థులు , హెల్ప్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా జై భీమ్ దేవయ్య జన్మదినోత్సవ వేడుకలు



**తెనాలి, మేజర్ న్యూస్ :** జై బీమ్ వ్యవస్థాపక అధ్యక్షులు కటెవరపు దేవయ్య జన్మదిన వేడుకలు సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వైసీపీ సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు శివకుమార్, పలువురు పట్టణ ప్రముఖులు, అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ జై భీమ్ వ్యవస్థాపక దినోత్సవం దేవయ్య జన్మదినోత్సవం ఒకే రోజు కావటం సంతోషకరమన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల కోసం ఆయన చేస్తున్న కృషి ఎనలేనిదని అన్నారు. కార్యక్రమంలో కనపర్తి అబ్రహం లింకన్, బేతాళ భూషణం సందీప్ మానవ ప్రభాకర్, బండి కళ్ళ సతీష్ బసవయ్య

# గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతినిధుల పర్యటనకు బందోబస్తు

### - జిల్లా ఎస్పీ వకుల్ జిందల్





**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్ :** వెంగళయపాలెం గ్రామంలోని మంచినీటి చెరువు వద్ద జరగనున్న జాతీయ వాటర్ షెడ్ కార్యక్రమం మరియు అమృత్ సరోవర్ అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనడానికి మంగళవారం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతినిధులు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న భద్రత మరియు బందోబస్తు ఏర్పాట్లను సోమవారం గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ అషుతోష్ శ్రీవాస్తవ్ తో కలసి గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ స్వయంగా పరిశీలించారు. జిల్లా అదనపు ఎస్పీ (ఏఆర్)శ్రీ ఏ. హనుమంతు, ట్రాఫిక్ డిఎస్పీ బెల్లం శ్రీనివాస్, సౌత్ సబ్-డివిజన్ డీఎస్పీ భానోదయ, ఎస్బీ సీఐ అలహరి శ్రీనివాస్, నల్లపాడు సీఐ వంశీధర్ తో కలసి క్షేత్ర స్థాయిలో పర్యటించి, చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి, కేంద్ర బృంద సభ్యుల భద్రత మరియు బందోబస్తుకు సంబంధించి తీసుకుంటున్న చర్యల గురించి ఆరా తీసి, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సూచించారు. ఎస్పీ మంచినీటి చెరువు కట్టపై కలియ తిరిగి, ఈ కార్యక్రమానికి సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించినారు. కార్యక్రమానికి అనువుగా అన్ని భద్రతా ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా భారీ కేడింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, కార్యక్రమానికి హాజరయ్యే కేంద్ర బృందం సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు మొదలైన వారి సంఖ్యను దృష్టిలో ఉంచుకుని తగిన భద్రత మరియు బందోబస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమానికి సంబంధించిన రూట్ మ్యాప్ ప్రకారం ఏర్పాట్లను జరిగే విధంగా చూస్తూ, అవసరమైన చోట అదనపు ఏర్పాట్లు కూడా చేయాలని, బందోబస్తు నిమిత్తం అవసరమైన పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని నియమించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ బృందం భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రోటోకాల్ నిబంధనలను కచ్చితంగా పాటించాలి, ఎటువంటి లోపాలు లేకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. కంపార్ట్ మెంట్లకు సంబంధించి సంఖ్యలను కేటాయించాలని, ప్రతి కంపార్ట్మెంట్ కి ప్రవేశ(%జుఱ్‌తీఎ%) మరియు నిష్క్రమణ(%జుఞఱ్‌%) ద్వారాలను ఏర్పాటు చేస్తూ, వాటిని సూచించేలా ప్రత్యేక సూచిక బోర్డులను ప్రదర్శించాలని సూచించారు. కార్యక్రమానికి వచ్చే వీవీఐపీలు, వీఐపీలు, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖుల వాహనాల పార్కింగ్ కి సంబంధించి కేటాయించిన పార్కింగ్ స్థలాలను పరిశీలించి, వాహనాల పార్కింగ్ కి సంబంధించి తగిన సూచిక బోర్డులను ఏర్పాటు చేసి, ఏ వాహనాలకు కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లో ఆ వాహనాలను మాత్రమే పార్కింగ్ చేయించేలా చూస్తూ, ఎక్కడా ఎటువంటి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని, రూట్ బందోబస్తు మరియు ట్రాఫిక్ విధుల నిమిత్తం తగినంత మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందినీ నియమించాలనీ సూచించారు. కార్యక్రమంలో సౌత్ డీఎస్పీ భానోదయ, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎస్బీ సీఐ అలహరి శ్రీనివాసరావు, సిఐ వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.వి.ఆర్ లో 114 మంది విద్యార్థులకు ఉద్యోగాలు



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాత ఆటోమొబైల్ భాగాల తయారీ సంస్థ డెల్ఫీ టీవీఎస్ శ్రీపేరు%శీ%బుదూర్, కంపినీ ఇటీవల తమ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ నియామకంలో భారీ సంఖ్యలో 114 మంది విద్యార్థులు ఎంపికావడం గర్వకారణమని, వీరికి ఆకర్షణీయమైన ప్యాకేజీతో పాటూ, ఇంటర్న్‌షిప్ సమయంలో నెలకు 18,000/- రూపాయల స్టైపెండ్ కూడా కంపినీ అందించడం ఆనందదాయకమని ఆర్.వి.ఆర్%డ% జె.సి.ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా.జగదీష్ కె.మద్దినేని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను సోమవారం నాడు కళాశాల సెక్రటరీ %డ% కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ మరియు కళాశాల సిబ్బంది అభినందించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు కళాశాల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోందని, అందుకే ప్రముఖ కంపెనీలలో పెద్దఎత్తున నియామకాలు జరుగుతున్నాయని కళాశాల సెక్రటరీ %డ% కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ %డ% కమ్యూనికేషన్ (%జుజజు%) విభాగం నుండి 62 మంది, ఎలక్ట్రికల్ %డ% ఎలక్ట్రానిక్స్ (%జుజుజు%) విభాగం నుండి 33 మంది, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం నుండి 19 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. కంప్యూటర్ కోర్స్ విద్యార్థులతో పాటు కోర్ ఇంజనీరింగ్ విభాగాల విద్యార్థులకు కూడా ప్రఖ్యాత కంపెనీలలో అవకాశాలు లభించడం తమ కళాశాల అందిస్తున్న ఉన్నత విద్యా ప్రమాణాలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ %డ% ఆర్%డ%డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, ట్రైనింగ్ %డ% ప్లేస్‌మెంట్ అధికారులు శ్రీ సి.హెచ్. శ్రీనివాసరావు, డా.కె. సురేష్ బాబు, వివిధ శాఖల విభాగాధిపతులు, ప్లేస్‌మెంట్ ఇన్‌చార్జ్‌లు పాల్గొని..విద్యార్థులను అభినందించారు.


## కాసుల కక్కుర్తితో శ్రీవారి నెయ్యి కల్తీ

- సిట్ విడుదల చేసిన రిపోర్టుపై సమాధానం చెప్పే దమ్ము... వైసీపీ నేతలకు ఉందా?
- ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదానికి ఉపయోగించిన కల్తీ నెయ్యి సరఫరా విషయంలో విస్తుపోయే నిజాలు బయటకు వచ్చాయని, ఈ వ్యవహారంలో నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి కీలక పాత్ర పోషించారనే విషయం బట్టబయలైందని... సిట్ విడుదల చేసిన రిపోర్ట్ పై సమాధానం చెప్పే దమ్ము వైసీపీ నేతలకు ఉందా? అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ సవాల్ విసిరారు. నెయ్యి సరఫరాలో కల్తీ జరుగుతున్నా కాసుల కక్కుర్తి కోసం అనుమతులు ఇవ్వడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... 2019-24 మధ్య బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ 68 లక్షల కేజీల నెయ్యి సరఫరా చేయడం జరిగిందని, బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ పాలు, వెన్న ఎక్కడ నుంచి సేకరించలేదనే విషయం విచారణలో తెలిందన్నారు. రసాయనాలతో తయారు చేసిన నెయ్యిని శ్రీవారి ప్రసాదంలో ఉపయోగించి ఇంకా సమర్ధించుకోవడం నీచమన్నారు. వైసీపీ హయాంలో టీటీడీ ఛైర్మన్లుగా పనిచేసిన జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు శ్రీవారి సొమ్మును దోచుకోవటమే కాకుండా ప్రసాదాన్ని కల్తీ చేసి తిరుమల పవిత్రత దెబ్బ తీసి మహా పాపానికి ఒడిగట్టారని అన్నారు. వైసీపీ హయాంలో జరిగిన కల్తీ వ్యవహారంపై క్రైమ్.నెం 470/2024 ఎఫ్ ఐ ఆర్ తో సీబీఐ ఆధ్వర్యంలో సుప్రీం కోర్టు సిట్ విచారణ కొనసాగుతోందని, సిట్ అరెస్ట్ చేసిన ఏ-16 సుగంధ ఆయిల్ అండ్ కెమికల్స్ సంస్థ యజమాని అజయ్ కుమార్ సుగంధ్ రిమాండ్ రిపోర్టులో సంచలన వాస్తవాలు బయటపడ్డాయన్నారు. ఈ అజయ్ కుమార్ భోలే బాబా డైరెక్టర్లకు అత్యంత సన్నిహితుడని, ఈ సుగంధ ఆయిల్ అండ్ కెమికల్స్ సంస్థ రూ.8 కోట్లకు పైగా విలువైన రసాయనాలు 2022-2024కు మధ్య సరఫరా చేయగా భోలే బాబా డెయిరీకి ప్రమాదకర రసాయనాలు సరఫరా చేసి టీటీడీకి 68.17 లక్షల కిలోల కల్తీ నెయ్యిని సరఫరా చేసి రూ.251 కోట్లు దోచుకుందన్నారు. హార్ష ఫ్రెష్ ఫుడ్స్, హార్ష డెయిరీ పేరుతో భోలేబాబా పామాయిల్ పేరుతో తప్పుడు బిల్లులతో 6.5 లక్షల కిలోల మోనోగ్లిసరైడ్, అసిటిక్ యాసిడ్ ఎస్టర్‌లతో నెయ్యి తయారు చేశారని, 68.17 లక్షల కిలోల కల్తీ నెయ్యితో తిరుమల ప్రసాదాలను అపవిత్రం చేసి, పారదర్శకంగా ఉన్నామని సిగ్గులేకుండా చెప్పుకుంటారా అని నిలదీశారు. లడ్డూ కల్తీ చేయడమే కాకుండా, వైసీపీ నేతలు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, పారదర్శకంగా నెయ్యి కొనుగోలు చేశామని బుకాయించుకోవడం దారుణమన్నారు. వైవీ సుబ్బారెడ్డికి కమిషన్లు ముట్టాయి కాబట్టే కల్తీ నెయ్యి అని తెలిసి కూడా కాంట్రాక్టులు కొనసాగించారని, నెయ్యిలో నాణ్యత లేదని.. నెయ్యిలో కల్తీ జరిగిందని ఫిర్యాదులొచ్చినా కంపెనీ డైరక్టర్లపై చర్యలు తీసుకోలేదన్నారు. కల్తీ నెయ్యి కేసులో సుబ్బారెడ్డి పాత్ర లేకపోతే, బ్యాంకు ఖాతాలు, లావాదేవీల వివరాలు ఇవ్వమని సిట్ అడిగితే ఎందుకు కోర్టుకు వెళ్లారో చెప్పాలని ప్రశ్నించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో తిరుమల పవిత్రత, భక్తుల మనోభావాలని దెబ్బతీసిన వైసీపీ నాయకులు... ఇప్పుడు తిరుమల పవిత్రత గురించి మాట్లాడటం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. టీటీడీ పాలకవర్గం, ప్రభుత్వంపై వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తున్నదని, దీనిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. 2019-2024 మధ్య టీటీడీ ఆధ్యాత్మిక విలువలను చెడగొట్టారని, టీటీడీని కేవలం ఆదాయ వనరుగా చూశారని వాస్తవాలు,బహిర్గతమౌతున్నాయని తప్పుడు పనులు చేసిన వారికి శిక్ష తప్పదని మోహనకృష్ణ హెచ్చరించారు.

# కార్తీక సోమవారము కాకాని శివయ్య సన్నిధిలో భక్తులు సందడి




**పెదకాకాని మేజర్ న్యూస్ :** కార్తీకమాసము 3వ సోమవారము పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో వేకువజామున నుండే భక్తులు యజ్ఞాలబావి వద్ద కార్తీక పుణ్య స్నానములు ఆచరించి భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగములో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు చేసుకున్నారు. శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకములు జరిపించుకున్నారు. ఆలయ ప్రాంగణములో భక్తులు పొంగళ్ళను శ్రీ స్వామి వారికి నివేదించుకొన్నారు.



ప్రభలతో ఆలయ ప్రాంగణములో మేళతాళములతో ప్రదక్షణలు చేసి మ్రొక్కుబడులు తీర్చుకున్నారు. రాహుకేతు పూజలు జరిపించుకున్నారు. సోమవారము వివిధ సేవా రుసుములు, అన్నదాన విరాళములు, ప్రసాద విక్రయము ద్వారా రూ. 8,50,000/-లు ఆదాయము వచ్చినదని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. సోమవారము శ్రీ స్వామి వారిని దర్శించుకున్న వారిలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గేదెల తుహిన్ కుమార్ దంపతులు, విజయవాడ డిసిపి కెజివి సరిత ఐపీఎస్ గుంటూరు రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, వివిధశాఖల అధికారులు తదితరులు దర్శించుకున్నవారిలో ఉన్నారు.

# లాలుపురం శివాలయంలో కార్తీక మాసం పూజలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పలు శివాలయాల్లో కార్తీక మాసం సందర్భంగా సోమవారం శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. లాలుపురం లోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక అలంకారాన్ని ఏర్పాటు చేశారు. నల్లపాడు, పొత్తూరు, తురకపాలెం, వెంగలయపాలెం, ఏటుకూరు, పెద్ద పలకలూరు, చిన్న పలకలూరు, మల్లవరం గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కోలాహలంగా మారాయి. మహిళా భక్తులు దీపారాధనలు చేసి స్వామివారికి నైవేద్యాన్ని సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించారు. లాలుపురంలో శివాలయం చైర్మన్, మాజీ సర్పంచ్ తన్నీరు సత్యనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# అన్న క్యాంటీన్లో శుభ్రత తప్పనిసరి

## - కమిషనర్ పులి శ్రీనివాసులు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : పేద ప్రజలకు, రోజువారీ కార్మికులకు అతి తక్కువ ఖర్చుతో ఆహారాన్ని అందిస్తున్న అన్న క్యాంటీన్ల శుభ్రత, సమయపాలన పాటించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధికారులు, నిర్వాహకులను ఆదేశించారు. సోమవారం కమిషనర్ ఆర్టీఓ ఆఫీస్ సమీపంలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి, భోజనం తీసుకుంటున్న వారితో మాట్లాడి ఆహారం నాణ్యత, రుచిపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. పరిసరాల శుభ్రతను పరిశీలించి, శుభ్రతను కాపాడాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, శుభ్రమైన ఆహారం అందించడంలో ఎటువంటి రాజీ ఉండకూడదన్నారు. అన్న క్యాంటీన్లు పేదల మరియు కార్మికులకు ఆహారాన్ని కేవలం రూ. 5కే అందిస్తున్నాయన్నారు. ప్రతి క్యాంటీన్‌ను శుభ్రంగా ఉంచి, సమయానికి భోజనం అందించాన్నారు. అలాగే క్యాంటీన్ వద్ద మౌలిక వసతులను మెరుగుపరచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ విభాగాధికారులను ఆదేశించారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్ చేయండి

## - మేయర్ రవీంద్ర



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరంలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి అయ్యేలా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని, పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపుకు నిధి పోర్టల్లో అప్ లోడ్ చేయాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. సోమవారం కమిషనర్ చాంబర్ లో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన అత్యవసర సమీక్షా సమావేశంలో మేయర్ పాల్గొన్నారు. మేయర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం నగరాభివృద్ధికి దోహదపడేలా విస్తృతంగా అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపామన్నారు. కాని పలు కారణాలతో ఆయా పనులు పూర్తీ కాకపోవడం వలన ప్రజలు కూడా తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని తెలిపారు. పనుల్లో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గత 5 నెలల కాలంలో షుమారు రూ. 40 కోట్లకు పైగా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించామని తెలిపారు. పూర్తీ చేసిన అభివృద్ధి పనుల బిల్లులలను నిధి పోర్టల్లో అప్ లోడ్ చేయడం ద్వారా పని పూర్తి చేసిన ప్రతి కాంట్రాక్టర్ కి పేమెంట్ అందుతుందన్నారు. క్షేత్ర స్థాయిలో ఏ సమస్య ఉన్న తక్షణం తమ దృష్టికి తీసుకురావచ్చున్నారు. కమిషనర్ మాట్లాడుతూ మంగళ, బుధవారాల్లో ఏఈల వారీగా పూర్తి అయిన అభివృద్ధి పనులకు సంబందించిన బిల్స్ ని నిధి పోర్టల్లో అప్ లోడ్ చేయడమే అధిక ప్రాధ్యాన్యతగా చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 280 పనుల అగ్రిమెంట్లకు ఆమోదం తెలిపామని, 115 పనులను నేరుగా ఇన్స్పెక్షన్ చేశామని తెలిపారు. ఇన్స్పెక్షన్ చేసి ఆమోదం తెలిపిన పనులకు సంబందించిన బిల్స్ ని నిధి పోర్టల్లో వెంటనే అప్ లోడ్ చేయాలన్నారు. అభివృద్ధి పనులు చేపట్టిన ప్రతి కాంట్రాక్టర్ కి బిల్స్ చెల్లించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమావేశంలో ఎస్ఈ (ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, ఈఈలు కోటేశ్వరరావు, విష్ణు, వేణు, డిఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారానికి కృషి చేయాలి కమిషనర్

## - పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరపాలక సంస్థ ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ కు ప్రజలు అందించే ఫిర్యాదులు, అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్, నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు. కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 24 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. ప్రతి విభాగంలో పిజిఆర్ఎస్, గ్రీవెన్స్ అర్జీల పరిష్కారం కోసం ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై పిఎంయు బృందం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు అర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమగ్ర వివారాలతో సమాచారం లేదా ఎండార్స్మెంట్ ఇవ్వాలని తెలియచేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 26 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 9, ఇంజినీరింగ్ విభాగం 7, రెవెన్యూ విభాగం 6, ప్రజారోగ్య విభాగం 1, ఉపా సెల్ విభాగం 2 , అకౌంట్స్ విభాగానికి సంబందించి 1 ఫిర్యాదు అందాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఉపా సెల్ పిఓ సింహాచలం, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

# ఈ నెల 12న నిరసనను ర్యాలీని జయప్రదం చేయండి

## - అంబటి మురళీకృష్ణ



పెదకాకాని మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేయబోతున్నందుకు నిరసనగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు ఈ నెల 12 వ తారీఖున ఉదయం 9.00 గంటలకు పొన్నూరు పట్టణంలో జరిగే నిరసన ర్యాలీలో ప్రతి ఒక్కరూ కూడా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా అంబటి మురళీకృష్ణ కోరారు తదనంతరం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ అనుబంధ విభాగాల, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

## - కమిషనర్ శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనులను నిర్దేశిత గడువు మేరకు పూర్తైయ్యేలా పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం కమిషనర్ నాయిబ్రాహ్మణ కాలనీ, ఎస్వీఎన్ కాలనీ, స్వర్ణభారతీ నగర్ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి పనులను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను నిర్దేశిత గడువు మేరకు పూర్తీ చేయకుంటే స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. అలాగే పనులు పూర్తైన వెంటనే సదరు నిర్మాణ వ్యర్థాలను కాంట్రాక్టరే తక్షణం తొలగించాలని స్పష్టం చేశారు. పనుల వేగవంతం, నాణ్యత పాటించేలా ఎమినిటి కార్యదర్శులు, ఏఈలే భాధ్యత వహించాలని ఆదేశించారు. ప్రతి పనిని థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ప్రతినిధులు రికార్డ్ చేస్తారని, సదరు రికార్డ్ మేరకు వారు ఇచ్చే నివేదిక ప్రకారం ఏమైనా లోపాలు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సదరు వర్క్స్ కి సంబందించిన బిల్లుల పేమెంట్ కూడా నిలిపివేస్తామన్నారు. పర్యటనలో కార్పొరేటర్ శ్రీరాంప్రసాద్, డిఈఈ రమేష్ బాబు, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పెదకాకానిలో సంతకాల సేకరణ కార్యక్రమం

**పెదకాకాని మేజర్ న్యూస్ :** సోమవారం పెదకాకాని మండలం పెదకాకాని గ్రామంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ సారధ్యంలో పెదకాకాని గ్రామం యాదవపాలెంలో మెడికల్ కాలేజీలు మరియు హాస్పిటల్స్ కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమం చేపట్టడం జరిగిందని పెదకాకాని మండల పార్టీ అధ్యక్షులు ముడియాల మల్లికార్జున్ రెడ్డి తెలిపారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న నియోజకవర్గాల ఇన్చార్జ్ (ఆర్సీ) గా పనిచేసేందుకు విలేకరులు కావలెను. వాటిలో నరసరావుపేట, వినుకొండ, పొన్నూరు, తెనాలి, తాడికొండ, మంగళగిరి చిలకలూరిపేట, పెద్దకూరపాడు మండలాల నుంచి దాచేపల్లి, నరసరావుపేట టౌన్, నరసరావుపేట రూరల్, రొంపిచర్ల మండలాలకు విలేకరులు కావలెను. సంప్రదించేందుకు

ఎన్.లక్ష్మినారాయణ

(రీజనల్ మేనేజర్), ఫోన్ నెం 63011 07116

## కొమ్మినేని వెంకమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మాజీ ఎం పి మోదుగుల వేణుగోపాల రెడ్డి



**గురజాల మేజర్ న్యూస్ :** గురజాల మండలంలోని పులిపాడు గ్రామంలో కేవీ అమ్మ కొమ్మినేని వెంకమ్మ చిత్రపటానికి మాజీ ఎం పీ మోదుగుల వేణుగోపాల రెడ్డి నివాళులు అర్పించారు నివాళులు అర్పించిన వారిలో పెదకూరపాడు వినుకొండ నియోజక వర్గాలు పరిశీలకుడు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎనుముల మురళీధర్ రెడ్డి గురజాల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కొమ్మినేని బుజ్జి గురజాల నియోజక వర్గం బూత్ కన్వీనర్ కొమ్మినేని రవి మండల అధ్యక్షులు వేముల శేషమ్మ చలమయ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ విభాగం ప్రధాన కార్యదర్శి కర్రా చిన కోటేశ్వరరావు నగర పంచాయతీ వైస్ చైర్మన్ మన్నెం కన్యాకుమారి ప్రసాద్ ముస్లిం మైనారిటి రాష్ట్ర నాయకుడు షేక్ నాసర్ సైదా మండల కో ఆప్షన్ సభ్యుడు పీర్ అహ్మద్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గురజాల పట్టణ కార్యదర్శి కర్రా గిరిబాబు కోడిదేటి శ్యామలరావు సోషల్ మీడియా నియోజక వర్గం కన్వీనర్ జక్కా సత్యం వలి పోలా సతీష్ రామిరెడ్డి సింగం నాగరాజు సాంబయ్య మణిదీప్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు. అధ్యక్షులు నరసింహారావు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం చిట్టిప్రోలు అన్నపూర్ణమ్మ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారని కళ్యాణ మండపం అధ్యక్షులు చిట్టిప్రోలు నరసింహ రావు అన్నారు. ఈ సందర్భంగా పూజారి సూర్యశర్మ ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి కథవృత్తాంతాన్ని భక్తులకు వివరించారు ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో ఆర్యవైశ్యులు దంపత ల సమేతంగా కళ్యాణ మండపంలో ఈ సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తారని కల్యాణ మండపం అధ్యక్షులు చిట్టి ప్రాలు నరసింహారావు తెలిపారు. అనంతరం భక్తులకు సత్యనారాయణ స్వామి ప్రసాదాలు అందజేశారు. కార్తీక మాసంలో ఆర్యవైశ్యులు నగర సంకీర్తన కార్యక్రమాన్ని ప్రతిరోజు తెల్లవారుజామున దేవుని చిత్ర పటాలతో పాటల పాడుకుంటూ నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పెద్దలు యూత్ కుర్రవాళ్ళు మహిళలు పాల్గొన్నారు.